కేకులు కోసి.. స్వీట్లు పంచి

తెలంగాణ చౌక్‌లో భారీ కేక్‌ను కట్ చేస్తున్న మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, సెప్టెంబర్ 28: కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్‌రావు జన్మదినం సందర్భంగా నగరంలో శనివారం పలువురు నాయకులు, యూత్ సభ్యులు కేకులు కోసి, స్వీట్లు పంచి సంబురాలు జరుపుకొన్నారు. ముందుగా 33వ డివిజన్ పరిధిలోని అయ్యప్ప ఆలయంతో పాటు శివాలయం, వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య మేయర్‌కు ఆశీర్వచనం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో మేయర్‌తో కేక్ కట్ చేయించారు. గజమాలతో సత్కరించారు. భగత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. టీఎన్‌జీవో, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు మేయర్‌ను కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. నగరంలోని తెలంగాణ చౌక్ వద్ద బీఆర్ఎస్ నాయకుడు ఉయ్యాల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మేయర్ పాల్గొని కేక్ కట్ చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. పాలకవర్గ సభ్యులు మేయర్‌ను గజమాలతో సత్కరించారు. భగత్‌నగర్ చౌరస్తాలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు విద్యాసాగర్, నరేందర్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. స్థానిక వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద జరిగిన వేడుకలకు మేయర్ హాజరై కేక్ కట్ చేశారు. పెద్దమ్మ యూత్, జైభూన్ యూత్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. యూత్ క్లబ్ సభ్యులు అనిల్, హమీద్ ఆధ్వర్యంలో భగత్‌నగర్‌లో ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. మేయర్ యాదగిరి సునీల్‌రావు జన్మదినం సందర్భంగా నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఏఈవోలకు గ్రామ సహాయకులను నియమించాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 28: జిల్లాలో డిజిటల్ క్రాప్ సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో వ్యవసాయ విస్తరణాధికారులకు గ్రామ సహాయకులను నియమించాలని టీఎన్జీవోల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యేలను, సుడా చైర్మన్‌ను కలిసి వినతిపత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీఎన్జీవోల సంఘం కార్యదర్శి సంగెం లక్ష్మీనారాయణ, నాయకులు గూడ ప్రభాకర్‌రెడ్డి, చింతల శ్రీనివాస్, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, చెప్యాల రాముతో పాటు వివిధ మండలాల ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు

వీణవంక, సెప్టెంబర్ 28: మండల కేంద్రానికి చెందిన తొట్ల సరోజన (45) మూడు రోజులుగా కనిపించకుండా పోవడంతో కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు. ఈ నెల 26న ఉదయం 11 గంటలకు ఇంట్లో తన భర్త రాజకొమురయ్య మద్యంతాగి అకారణంగా తిడుతున్నాడని సరోజన ఎవరికీ చెప్పకుండా వెళ్లి పోయిందని, ఆచూకీ కోసం బంధువుల ఇండ్లల్లో వెతికినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆమె కుమారుడు రాజు ఫిర్యాదు ఇవ్వగా, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

B.Ed. (Admissions)
Few Management seats are available with affordable Fee at
Alexander B.Ed.College
Urdu, English, Telugu Medium in Mugdumpur, Karimnagar.
Cell: 86887 63015, 81794 85260

ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు పాటించాలి

- 'ఆరోగ్య మహిళ'పై అవగాహన కల్పించాలి
- కలెక్టర్ పమేలా సత్పతి

వీడియో కాన్ఫరెన్స్ మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

విద్యానగర్, సెప్టెంబర్ 28: ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు పాటించాల్సిందేనని కలెక్టర్ పమేలా సత్పతి స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ(డీఆర్ఏ) ఆధ్వర్యంలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్‌పై కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు నరేశ్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఏ చైర్‌పర్సన్‌గా ఉన్న కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ప్రతి హాస్పిటల్‌లో రిసెప్షన్ సెంటర్ వద్ద వైద్య సేవలు, చార్జీలు, వైద్యుల వివరాలతో కూడిన నోటీసు బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కనీస సౌకర్యాలు, అగ్నిమాపక పరికరాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిబంధనల ప్రకారం పన్నులు చెల్లించాలన్నారు. ఐదు బెడ్ల కంటే ఎక్కువ ఉన్న ప్రతి హాస్పిటల్ విధిగా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 50 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న భవనాలకు అగ్నిమాపక శాఖ నుంచి ఎన్‌వోసీ తీసుకోవాలన్నారు. పాత హాస్పిటల్స్ నిర్వాహకులు ఆరు నెలల్లోగా పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. బయో మెడికల్ వ్యర్థాలను మున్సిపాలిటీకి అందించే వ్యర్థాలతో కలుపవద్దని సూచించారు. అన్ని పత్రాలు తీసుకున్న హాస్పిటల్స్‌కే అనుమతులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఏ కన్వీనర్, డీఎంహెచ్‌వో సుజాత, నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, ట్రైనీ ఐఏఎస్ అజయ్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 28 : జిల్లాలో ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ స్తంభాలు, పైపులైన్లు, కల్వర్టుల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశమందిరంలో శనివారం రహదారులు, భవనాల శాఖ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్, ఎన్‌పీడీసీఎల్, ఇతర శాఖల అధికారులతో సమావేశమయ్యారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బురద, చెత్తను తొలగించాలన్నారు. ఈ పనులకు అవసరమయ్యే అంచనాలు రూపొందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, లక్ష్మీకిరణ్, ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ సాధారణ సమావేశం

చొప్పదండి, సెప్టెంబర్ 28: మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అధ్యక్షతన కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సద్దుల బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు, వార్డుల్లో పారిశుధ్య పనులు, తదితర అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానం చేశారు. అలాగే స్వచ్ఛతా-హీ-సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ప్లాస్టిక్ బ్యాగ్స్, వాటర్ బాటిల్స్, లంచ్‌బాక్స్‌లకు బదులుగా స్టీల్ వస్తువులు ఉపయోగించాలని నిర్ణయించారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

గంగాధర, సెప్టెంబర్ 28: కొండన్నపల్లి గ్రామానికి చెందిన రేండ్ల లక్ష్మీనర్సయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శనివారం పరామర్శించారు. ఇక్కడ నాయకులు రేండ్ల శ్రీనివాస్, ఉప్పుల గంగాధర్, మేచినేని నవీన్‌రావు, సాగి మహిపాల్‌రావు, వేముల అంజి, వేముల దామోదర్, రామిడి సురేందర్, జోగు లక్ష్మీరాజం, గడ్డం స్వామి తదితరులు ఉన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 28: ఖమ్మం వరద బాధితుల కోసం తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని పలు వీధుల్లో ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనుమోజు వెంకటేశం, సతీశ్, డోలక్ రాజు, చంద్రశేఖర్, కుమారస్వామి, కార్తీక్, నరేశ్, రజిని, స్వరూప, బాబు, రాజేశ్, మహేశ్, మహేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

జైపూర్, సెప్టెంబర్ 28: జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇందారం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సిర్ర ప్రవీణ్ (25) అనే యువకుడు దుర్మరణం చెందగా, అతడి స్నేహితుడికి తీవ్ర గాయాలయ్యాయి. అదనపు ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన ప్రవీణ్ తన స్నేహితుడు తిమ్మాపూర్‌కు చెందిన అజయ్‌తో కలిసి బైక్‌పై మంచిర్యాలలోని బంధువుల ఇళ్లకు వెళ్లాడు. తిరిగి కరీంనగర్‌కు వెళ్తున్న క్రమంలో ఇందారం ఫ్లైఓవర్ వంతెన సమీపంలో రోడ్డు దాటుతుండగా అడ్డుగా వచ్చిన బర్రెలను ఢీకొనడంతో ప్రవీణ్ అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్ర గాయాలపాలైన అజయ్ పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్ తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి అన్న సిర్ర నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అదనపు ఎస్ఐ తెలిపారు.

మధురానగర్‌లో వృద్ధుడు..

గంగాధర, సెప్టెంబర్ 28: మధురానగర్ గ్రామానికి చెందిన తాళ్ల మల్లయ్య(78) రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లయ్య శుక్రవారం సాయంత్రం ఇంటి వద్ద రోడ్డు దాటుతుండగా, గర్శకుర్తి గ్రామానికి చెందిన ఓదెలు నరేశ్ అనే వ్యక్తి నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స కోసం కరీంనగర్ దవాఖానకు తరలించగా, మల్లయ్య అదే రోజు రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేందర్‌రెడ్డి తెలిపారు.

సాధారణ ప్రసవాలతో క్షేమం

తిమ్మాపూర్, సెప్టెంబర్28: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల మహిళా ప్రాంగణంలో మండలస్థాయి పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా శనివారం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై గర్భిణులను ఆశీర్వదించారు. తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తల గురించి వివరించారు. సాధరణ ప్రసవాలతో తల్లీబిడ్డ క్షేమంగా ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి సరస్వతి, సీడీపీవో శ్రీమతి, ఎంపీడీవో విజయ్‌కుమార్, వైద్యాధికారి ప్రణవ్, ఎంపీవో రవీందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

పండుగ ఏర్పాట్లపై సమీక్ష

తిమ్మాపూర్ రూరల్, సెప్టెంబర్ 28: మండలంలోని మానకొండూర్ నియోజకవర్గ ప్రజా భవన్ కార్యాలయంలో బతుకమ్మ, దసరా పండుగలకు ఏర్పాట్లపై అన్ని మండలాల అధికారులతో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ప్రస్తుతం ప్రజా ప్రతినిధులు లేనందున అధికారులే పూర్తి బాధ్యతలు తీసుకొని అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఎస్సారార్ కళాశాలను సందర్శించిన ఆర్జేడీ

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 28: జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలను ఉన్నత విద్య కమిషనరేట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్ర సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసే అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉంటూ వారిని ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్స్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో, TEAM-LEADERSగా జగిత్యాల మరియు చుట్టు ప్రక్క ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను. Q: 10th ఆపైన. సెల్: 93930 55164.
NTK-000
BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All
PLOTS FOR SALE
★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316
WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All
బిల్డింగ్ అమ్మబడును
★బోయినపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో యూనియన్ బ్యాంక్ ఎదురుగా 10 రూంల గల బిల్డింగ్ అమ్మబడును. 3 రోడ్లు కలవు. వివరాలకు సంప్ర|| సెల్: 87903085014.
NTK-000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఉద్యమకారుడు వీరస్వామి మృతి

శంకరపట్నం, సెప్టెంబర్ 28: తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ తాడికల్ మాజీ గ్రామాధ్యక్షుడు కోడూరి వీరస్వామి (50) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. వీరస్వామి టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పని చేస్తూ కేసీఆర్ వీరాభిమానిగా గుర్తింపు పొందారు. ఆయనకు భార్య రాణి, ఇద్దరు కొడుకులు ఉన్నారు. వీరస్వామి మృతికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రభుత్వంతో పాటు పార్టీ తరపున వీరస్వామి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యార్థులకు బూట్ల పంపిణీ

ఇల్లందకుంట/ గన్నేరువరం/మానకొండూర్ రూరల్, సెప్టెంబర్ 28: ఇల్లందకుంట మండలం సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు బూట్లు, సాక్సుల పంపిణీని శనివారం ఎంఈవో రాములు ప్రారంభించారు. అలాగే గన్నేరువరం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ సొంత ఖర్చులతో అందించిన షూస్, సాక్స్‌ను ప్రధానోపాధ్యాయుడు రామయ్య పంపిణీ చేశారు. మానకొండూర్ మండలం అన్నారం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్, మాజీ సర్పంచ్ బొట్ల కిషన్ చేతుల మీదుగా విద్యార్థులకు షూస్‌ను అందజేశారు.

బ్లూబెల్స్ విద్యార్థుల ప్రతిభ

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 28: జిల్లా కేంద్రంలోని కోతిరాంపూర్ ఎల్‌జీ షోరూం ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో బ్లూబెల్స్ విద్యార్థులు ప్రతిభ చూపి బహుమతులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జంగా సునీతా మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో దాదాపు 60 మంది విద్యార్థులు బహుమతులు సాధించారని తెలిపారు. ఇందులో ఏ అర్జున్, ఎం.వైష్ణవి, ఎం నిత్య, కే.హాత్రిని, ఆర్.మనోజ్ఞ, కే వర్షిని, ఏ అద్వితి, పి.త్రినాథ్, పి.లాస్య, ఎస్ మోక్షక్, బి.సాయి సుహాన్, ఎస్ ఆశ్వంత్ బహుమతులు గెలుచుకున్నారన్నారు.

తుది ఫొటో ఓటరు జాబితా ప్రచురణ

చొప్పదండి/ కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 28: పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా చొప్పదండి మండలంలోని 16 గ్రామపంచాయతీలకు సంబంధించి తుది ఫొటో ఓటరు జాబితాను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రచురించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రావు, మండల పంచాయతీ అధికారి కె.హరి తెలిపారు. అలాగే కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్, నగునూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ జాబితాను ప్రచురించారు.

దేవీ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి

గంగాధర, సెప్టెంబర్ 28 : దసరా పండుగ సందర్భంగా దేవీ నవ రాత్రులను మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ నరేందర్‌రెడ్డి శనివారం ప్రకటనలో సూచించారు. గ్రామాల్లో మంటపాలను ఏర్పాటు చేయడానికి అనుమతి తీసుకోవాలన్నారు. అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

గీత పారిశ్రామిక సంఘం నూతన కార్యవర్గం

జమ్మికుంట, సెప్టెంబర్ 28: మడిపల్లి గీత పారిశ్రామిక సహకారం సంఘం గ్రామాధ్యక్షుడిగా రాజభాస్కర్, ఉపాధ్యక్షుడిగా కిరణ్, డైరెక్టర్లుగా కృష్ణమూర్తి, సారంగం, కృష్ణమూర్తి, సదానందం, శ్రీనివాస్, తిరుపతి, మల్లేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించారు.

అంగన్‌వాడీ టీచర్లకు సెక్టార్ సమావేశం

రామడుగు, సెప్టెంబర్ 28: మండలంలోని వన్నారం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం రామడుగు, వెదిర సెక్టార్ల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లతో సూపర్‌వైజర్ సుధారాణి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ మాసానికి అంగన్‌వాడీలకు అందించిన స్టాక్ వివరాలను సమీక్షించుకున్నారు. నెలవారీ పాటలో భాగంగా 'గుమ్మాడమ్మా గుమ్మాడి.. ఎంతచక్కనిది గుమ్మాడి' అంటూ పాట పాడుతూ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన విద్యాధికారులు

కొత్తపల్లి, సెప్టెంబర్ 28 : ఆసిఫ్‌నగర్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల హాజరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులందరితో మాట్లాడారు. పూర్వ తరగతిలోని ఏ సబ్జెక్టులో ఏ అంశం అడిగినా చెబుతామని ఆత్మ విశ్వాసం వ్యక్తం చేసిన నలుగురు విద్యార్థులను డీఈవో అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిగురుమామిడి, సెప్టెంబర్ 28: మండలంలోని సుందరగిరి, చిగురుమామిడి ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను ఎంఈవో వి. పావని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ ఉన్నారు.

'సప్తగిరి' దవాఖానలో డిప్యూటీ డీఎంహెచ్‌వో తనిఖీ

జమ్మికుంట, సెప్టెంబర్28: పట్టణంలోని సప్తగిరి ప్రైవేట్ దవాఖానను హుజూరాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా..? లేదా..? పరిశీలించారు. దవాఖాన రికార్డులు తనిఖీ చేశారు. దవాఖానలో హోమియో డాక్టర్ అందిస్తున్న అల్లోపతి వైద్యంపై సీరియస్ అయ్యారు. బోర్డు తొలగించాలని ఆదేశించారు. ఎంసీఐ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక్కడ డీహెచ్ఈ ప్రతాప్ తదితరులున్నారు.

ఉపాధ్యాయుడికి అభినందనల వెల్లువ

తిమ్మాపూర్ రూరల్, సెప్టెంబర్ 28: మల్లాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు, లీడర్ ట్రైనర్ ఎండీ షరీఫ్ అహ్మద్ ఈ నెల 24 నుంచి 28 వరకు ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో జరిగిన రీ-ఓరియంటేషన్ కోర్స్ ఫర్ స్కౌట్ ట్రైనర్స్ ప్రోగ్రాంలో శిక్షణ తీసుకొని అత్యుత్తమ ప్రతిభ చూపి ప్రశంసాపత్రాన్ని పొందారు. ఈ సందర్భంగా షరీఫ్ అహ్మద్‌ను డిప్యూటీ డైరెక్టర్ స్కౌట్ లీడర్ ట్రైనర్ స్మృతి సౌరభ్ రాయ్, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి కంకణాల రామ్ రెడ్డి, మల్లాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం పీ ఉమారాణి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎస్జీఎఫ్ హ్యాండ్‌బాల్ పోటీలు

కొత్తపల్లి, సెప్టెంబర్ 28 : జిల్లా కేంద్రంలోని డా. బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం ఎస్జీఎఫ్ అండర్-14, 17 బాల బాలికల హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించారు. డీవైఎస్‌వో వి. శ్రీనివాస్‌గౌడ్, డీఈవో ఆఫీసు సూపరింటెండెంట్ స్వామి, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ ఆంజనేయులు, ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ వేణుగోపాల్ క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 350 మంది బాల బాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ చాటిన క్రీడాకారులను జిల్లా పోటీలకు ఎంపిక చేయనున్నట్లు పోటీల కన్వీనర్ జి. శ్రీనివాస్ పేర్కొన్నారు. పోటీల నిర్వహణలో పీడీలు, పీఈటీలు కృష్ణ, రూపారాణి, శ్రీనివాస్, వనిత, సత్యనారాయణ, రాజకుమార్, కోచ్ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులకు కలెక్టర్ అభినందన

కొత్తపల్లి, సెప్టెంబర్ 28: రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో బంగారు పతకాలు సాధించిన కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులను కలెక్టర్ పమేలా సత్పతి శనివారం అభినందించారు. విద్యార్థులు బి. యశ్వంతిక, డి. వర్షిత, ఎ. సుష్మిత, యు. శివసాయి, టి. హర్షిత్‌రెడ్డి, ఆర్. కార్తీక్ ఇటీవల వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 జూడో పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ చూపి ఆరు బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. అలాగే అక్టోబర్ 3 నుంచి 8 వరకు గుజరాత్‌లో జరిగే జాతీయస్థాయి జూడో పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున పాల్గొననున్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి వి. శ్రీనివాస్‌గౌడ్, కోచ్ కె. శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సీడ్‌బాల్స్ తయారీ

వీణవంక, సెప్టెంబర్ 28: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం వీణవంక వాసవీక్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ తయారు చేశారు. వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ అక్టోబర్ 2న గిన్నీస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నమోదులో భాగంగా కోటి సీడ్ బాల్స్ తయారీ చేపట్టగా, ఇందులో భాగంగా 20 వేల సీడ్ బాల్స్ తయారు చేశారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ మండలాధ్యక్షుడు రామిడి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, అధ్యాపకులతో పాటు వాసవీక్లబ్ జనరల్ సెక్రటరీ అల్లెంకి రమేశ్, చంద్ర రవీందర్, వనితా క్లబ్ అధ్యక్షులు స్వాతి, రామిడి విజయలక్ష్మి, కంభంపాటి నవ్య, సాంబమూర్తి, నాగన్న, వెంకటరమణ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎలగందుల మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

కొత్తపల్లి, సెప్టెంబర్ 28 : ఎలగందుల మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని సీహెచ్ సాయి రంజని ఇల్లంతకుంట మండలంలోని జడ్పీహెచ్ఎస్‌లో జరిగిన జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో పాల్గొని ప్రతిభ చాటి విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి, ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్, పీడీ హరీశ్ విద్యార్థినిని అభినందించారు.

ఎల్ఎండీ గేట్లు ఎత్తివేత

తిమ్మాపూర్, సెప్టెంబర్ 28: లోయర్ మానేరు జలాశయం నిండుగా మారింది. శనివారం సాయంత్రం ఎల్ఎండీ అధికారులు రెండు గేట్లను ఎత్తి 5వేల క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న మానేరు వాగులోకి వదిలారు. మిడ్‌మానేరు నుంచి 8,900 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, ప్రాజెక్టులో 24టీఎంసీల సామర్థ్యానికి గానూ ప్రస్తుతం 23.990 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. ఇన్‌ఫ్లో ఆధారంగా గేట్లను మూసివేసే అవకాశం ఉన్నది.

'శ్రీ ప్రగతి'లో చిన్నారులకు ఆటవిడుపు

రామడుగు, సెప్టెంబర్ 28: గోపాల్‌రావుపేట శ్రీ ప్రగతి హైస్కూల్లో శనివారం విద్యార్థులకు ఆటవిడుపులో భాగంగా జేపీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో మిమిక్రీ, మ్యాజిక్‌షో, టాకింగ్ డాల్ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసింది. జబర్దస్త్ ఆర్టిస్టు గౌరీష్ టాకింగ్ డాల్‌తో, మిమిక్రీ ఆర్టిస్టు రేణికుంట అజయ్, మెజీషియన్ చారి తమ ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాగత వేడుకలు

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 28: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్లకు సీనియర్లు వెల్‌కం పార్టీతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ ఏపీసీ శ్రీనివాస్ జి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యనభ్యసించాలని సూచించారు. డ్రగ్స్, ర్యాగింగ్ వ్యతిరేక పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు, పట్టణ సీఐ జి.తిరుమల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా పాల్గొన్నారు.

పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివి

చొప్పదండి, సెప్టెంబర్ 28: పోలీస్ అమరుల త్యాగాలు చరిత్రపుటల్లో మరువలేనివని చొప్పదండి సీఐ ప్రకాశ్ గౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో చొప్పదండి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'పోలీస్ అమరుల త్యాగాలు' అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా, విజేతలకు సీఐ బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. ప్రతి విద్యార్థి చట్టాన్ని పరిరక్షించడం కోసం తమ వంతు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ అనూష, ప్రిన్సిపాల్ స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ పద్మజ, దీప్తి, గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే రాజ్యాధికారం

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 28: దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారం కోసం ఐక్య పోరాటాలు కొనసాగించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అది మల్లేశం పిలుపునిచ్చారు. నగరంలోని సంఘ కార్యాలయంలో శనివారం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సెయింట్ జార్జ్ నినోస్‌బ్లాక్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

కొత్తపల్లి, సెప్టెంబర్ 28: రేకుర్తిలోని సెయింట్ జార్జ్ నినోస్ బ్లాక్(సీబీఎస్ఈ) విద్యార్థులు విద్యా ప్రణాళికలో భాగంగా శనివారం కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ జాన్‌రెడ్డి, ఏఎస్ఐ సయ్యద్ అబ్దుల్ల పోలీసుల విధులు, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ డా. పీ ఫాతిమారెడ్డి, ఇన్‌చార్జి సంగీత, టీచర్లు పాల్గొన్నారు.

బొజ్జా తారకం సతీమణి మృతికి సంతాపం

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 28: ప్రముఖ రచయిత్రి, దివంగత పౌరహక్కుల నేత బొజ్జ తారకం సతీమణి విజయభారతి మృతికి ప్రజా సంఘాల నాయకులు సంతాపం తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, చిత్రపటానికి నివాళులర్పించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

తిమ్మాపూర్ రూరల్, సెప్టెంబర్ 28: మన్నెంపల్లిలో ఏషియన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామస్తులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆకట్టుకున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ఉత్సవం

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 28: రాష్ట్రీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ, పాఠశాల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వైజ్ఞానిక గ్రామ ఉత్సవం జిల్లా కేంద్రంలోని ఫిలింభవన్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు కన్నా, మానవ మేధస్సు గొప్పదన్నారు. అందుకే విద్యార్థులు ప్రశ్నించడం నేర్చుకోవాలని, ప్రశ్నిస్తేనే మానవ ప్రగతి సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రావు మాట్లాడుతూ, వచ్చే తల్లిదండ్రుల సమావేశంలో అన్ని పాఠశాలల్లో ఒక డ్రామా ప్రదర్శన ఇవ్వాలని సూచించారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా గాజుల రవీందర్, నంది శ్రీనివాస్, కే సత్యనారాయణ, ఆంజనేయులు, కేఎస్ అనంతాచార్యులు వ్యవహరించగా, సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి, మండల విద్యాధికారి జి. ప్రమోద, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత పాల్గొన్నారు. వైజ్ఞానిక గ్రామ ఉత్సవంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 23 విద్యార్థి బృందాలు పాల్గొని డ్రామాలు ప్రదర్శించగా, ఇందులో నుంచి ఒక బృందాన్ని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయనున్నట్లు సైన్స్ అధికారి తెలిపారు.

వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

కలెక్టరేట్, సెప్టెంబర్ 28: జిల్లాలోని వయోవృద్ధుల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మహేశ్వర్ తెలిపారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టం అమల్లో భాగంగా నగరంలోని జడ్పీ క్వార్టర్స్‌లో గల డేకేర్ సెంటర్‌లో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డీవో మహేశ్వర్ మాట్లాడుతూ, తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వృద్ధులు ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చని స్పష్టం చేశారు. వయోవృద్ధుల హెల్ప్‌లైన్ 14567 నంబర్‌కు ఫోన్ చేసి తమ ఇబ్బందులు తెలపవచ్చన్నారు. కార్యక్రమంలో సీడీపీవో సబిత, డీఐవో సాజిదా, వయోవృద్ధుల సంక్షేమ సంఘం బాధ్యులు ఉచ్చిడి మోహన్‌రెడ్డి, సముద్రాల జనార్దన్‌రావు, పెండ్యాల కేశవరెడ్డి, మోసం అంజయ్య, వేల్పుల రామేశం తదితరులు పాల్గొన్నారు.

సభ్యుల సహకారంతోనే సంఘాభివృద్ధి

సైదాపూర్/చిగురుమామిడి/మానకొండూర్ రూరల్, సెప్టెంబర్28: సభ్యుల సహకారంతోనే సంఘం అభివృద్ధి పథంలో సాగుతున్నదని వెన్నంపల్లి, చిగురుమామిడి, మానకొండూర్ మండలం ఊటూర్ సహకార సంఘాల చైర్మన్లు బిల్ల వెంకటరెడ్డి, జంగా వెంకటరమణారెడ్డి, ముద్దసాని ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయా సహకార సంఘాల్లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ, సహకార సంఘాల ద్వారా అందుతున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 28 : దిగువ మానేరు జలాశయంలో ముంపునకు గురైన భూనిర్వాసితులకు జీవో నం.98 ప్రకారం వెంటనే ఉద్యోగావకాశాలు కల్పించాలని ముంపు గ్రామాల సంక్షేమ సంఘం ప్రతినిధి సతీశ్ కోరారు. శనివారం ఆయన డీఆర్‌వోను కలిసి వినతిపత్రం అందజేశారు. డీఆర్‌వోను కలిసిన వారిలో జె.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్. వెంకటయ్య, ఎం.లచ్చయ్య, పి.రాములు, టి.వెంకటేశ్‌తో పాటు పలువురు ఉన్నారు.

హాస్టళ్లలో సీట్ల సంఖ్య పెంచాలి

కలెక్టరేట్, సెప్టెంబర్ 28 : జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో సీట్ల సంఖ్య పెంచి, పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకునే అవకాశం కల్పించాలని సంక్షేమ హాస్టళ్ల పరిరక్షణ సమితి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి రాకేశ్‌చారి డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ఎస్సీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగలేశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. డీడీని కలిసినవారిలో పరిరక్షణ సమితి ప్రతినిధులు రాజుయాదవ్, మేకల వినేశ్‌కుమార్, యాటకార్ల లక్ష్మయ్య, దిడిగం రాములు, సంతోష్, వెగ్గలం ప్రదీప్ తదితరులు ఉన్నారు.

గుండె వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి

విద్యానగర్, సెప్టెంబర్ 28: వరల్డ్ హార్ట్ డే సందర్భంగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ, హృదయ సంబంధిత వ్యాధుల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతిరోజూ ఫిజికల్ యాక్టివిటీస్‌లో భాగంగా ఉదయం నడక కొనసాగించాలని, పండ్లు, కూరగాయలు, గింజ ధాన్యాలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డీఐవో డాక్టర్ సాజిదా, రాజగోపాల్, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

జమ్మికుంట/ శంకరపట్నం/ తిమ్మాపూర్ రూరల్, సెప్టెంబర్28: జమ్మికుంట పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎండీ అయాజ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా, వరల్డ్ హార్ట్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా, వైద్యులు కార్మికులకు రోగ నిర్ధారణ పరీక్షలు చేశారు. జ్వర పీడితులకు మందులు పంపిణీ చేశారు. అలాగే శంకరపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 'వరల్డ్ హార్ట్ డే' సందర్భంగా గుండె జబ్బులపై వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్‌కుమార్ అవగాహన కల్పించారు. తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బందికి, ఎంపీడీవో, తహసీల్ కార్యాలయ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, సెప్టెంబర్ 28: కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్ పరిధిలో టవర్ లైన్ పనులు చేపడుతున్నందున ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నగునూర్, ఆర్నకొండ, రుక్మాపూర్, కాట్నపల్లి సబ్ స్టేషన్ల పరిధిలోని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని కరీంనగర్ రూరల్ ఏడీఈ కే రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

జమ్మికుంట, సెప్టెంబర్28: పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పట్టణ ఏఈ సురేశ్వరాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కేవీ ఆబాది జమ్మికుంట సబ్ స్టేషన్‌లో 33కేవీ ఇన్ అండ్ అవుట్ పనుల కారణంగా ఉదయం 11నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు, సబ్ స్టేషన్ పరిధిలోని కృష్ణ, ఎంప్లాయీస్, టీచర్స్‌కాలనీ, కొత్త మార్కెట్ ఏరియా, బస్టాండ్ ఏరియా, గాంధీచౌక్, కేశవాపూర్, ఆబాది జమ్మికుంట ఇండస్ట్రీస్ ఏరియాల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు.

జీవో నంబర్ 25 రద్దు చేయాలి

శంకరపట్నం, సెప్టెంబర్ 28: ప్రభుత్వం అశాస్త్రీయమైన జీవో నం 25 తెచ్చి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ మొదలు పెట్టడం సరికాదని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పీఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్రాచారి ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ విధానం ద్వారా పేద మధ్య తరగతి విద్యార్థులు బడికి దూరం అవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే జీవో నం 25ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

బొమ్మకంటిపల్లికి రోడ్డు వేయించండి



ఎమ్మెల్యేను కలిసిన బొమ్మకంటిపల్లివాసులు

గంగాధర, సెప్టెంబర్ 28: బూరుగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బొమ్మకంటిపల్లి గ్రామస్తులు శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కరీంనగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొమ్మకంటిపల్లికి బీటీ రోడ్డు వేయించాలని వినతిపత్రం అందజేశారు. బీటీ రోడ్డు మంజూరుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మాజీ సర్పంచ్ గడ్డం అంజయ్య, గ్రామస్తులు భైరిశెట్టి సంపత్, బొమ్మకంటి లచ్చయ్య, భైరిశెట్టి రాజిరెడ్డి, జాగిరపు అనిల్, భైరిశెట్టి ప్రవీణ్, బొమ్మకంటి వెంకటేశ్, బొమ్మకంటి రాజశేఖర్, బొమ్మకంటి నర్సయ్య, కూస ఐలయ్య, కూస రాజశేఖర్, సుంకె రాజు, బాసవేణి అంజయ్య ఉన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

తిమ్మాపూర్, సెప్టెంబర్ 28: మండల కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలోని జువ్వాడి చొక్కారావు పిల్లల ట్రాఫిక్ అవగాహన పార్కును కరీంనగర్‌లోని అల్ఫోర్స్ ఈ-టెక్నో బాలికల పాఠశాల విద్యార్థులు శనివారం సందర్శించారు. రోడ్డు భద్రత నిబంధనలు, డ్రైవింగ్ లైసెన్స్ పొందే విధానం, వాహనాల రిజిస్ట్రేషన్, తదితర అంశాలపై ఏఎంవీఐ స్రవంతి అవగాహన కల్పించారు. రవాణా చట్టాలను సైతం వివరించారు.

ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహకం

వీణవంక, సెప్టెంబర్ 28: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతిభ చూపిన 15 మంది విద్యార్థులకు రాయిశెట్టి భూలక్ష్మి స్మారకార్థం ఆమె కుమారుడు రాజమల్లయ్య రూ.12 వేల నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్.ఎం.పులి అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

హుజూరాబాద్ రూరల్, సెప్టెంబర్ 28: ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన కోట లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని సామాజికవేత్త సబ్బని వెంకట్ పరామర్శించారు. రూ.10వేలు నగదు అందజేశారు. ఆయన వెంట పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు సంగెం సత్యనారాయణ, నాయకులున్నారు.